బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆల

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, ఆగస్టు 6 : మండలంలోని తాటికొండ గ్రామంలో మాజీ ఉపసర్పంచు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీను సోదరుడు బిక్కన్న అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తాటికొండకు వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కురుమూర్తి ఆలయ పాలక మండలి మాజీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ అనారోగ్యంతో ఉండడంతో పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణపాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టెం పరామర్శ

ఊట్కూర్, ఆగస్టు 6 : మండలంలోని కొల్లూరుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిరుపతిగౌడ్ మాతృమూర్తి పార్వతమ్మ(72) మంగళవారం మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పార్వతమ్మ భౌతికకాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, గోవిందరాజు, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కర్రెమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

కృష్ణ, ఆగస్టు 6 : మండలంలోని చేగుంట కర్రెమ్మదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుంబాభిషేకం, విశేష పూజలను చేశారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

సాయిబన్నకు నివాళి

కృష్ణ, ఆగస్టు 6 : కృష్ణ మండలంలోని కుర్వీ సమీప జైన్ మందిర్‌లో సాయిబన్న తాత మంగళవారం చనిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పార్థీవదేహం వద్ద పూలమాల ఉంచి నివాళులర్పించారు.

బీమా కాల్వలు పరిశీలించిన ఎమ్మెల్యే

బీమా కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఆగస్టు 6 : బీమా ఫేజ్-1లో అంతర్భాగమైన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సంగంబండకు నీటిని తరలించే బీమా కాల్వను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమలయ్య చెరువుకట్ట వద్దనున్న స్టేజ్-2 పంప్‌హౌస్ నుంచి సమాంతర కాల్వ ద్వారా ఒకమోటర్‌తో 400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడం జరుగుతుందని తెలిపారు. సాగునీటికి ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేశ్ ఉన్నారు.

విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 6 : స్కూల్, కాలేజీ విద్యార్థుల హాస్టల్ మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధరలు పెరుగుతున్నా ఏండ్లుగా విద్యార్థుల మెస్‌ఛార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన భోజనం అందడం లేదని మండిపడ్డారు. సంబంధిత అధికారులు ప్రతిరోజూ హాస్టల్‌ను విజిట్ చేసి నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. హన్వాడ, మిడ్జిల్ మండలాల్లో బాలికలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

ఆర్సీవోల బదిలీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 6 : మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలోని వివిధ సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రాంతీయ సమన్వయకర్తలు (రీజినల్ కో ఆర్డినేటర్లు) బదిలీ అయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆర్సీవోగా పనిచేసిన ఫ్లోరెన్స్‌రాణి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ కాగా, ఆమె స్థానంలో యాదాద్రి-భువనగిరి జిల్లా ఆర్సీవోగా పనిచేసిన రజినీ మహబూబ్‌నగర్ రీజియన్‌కు వచ్చారు. జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆర్సీవోగా పనిచేసిన నాగార్జునరావు ఖమ్మం ఆర్సీవోగా బదిలీ కాగా, ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లాఆర్సీవోగా పనిచేసిన పీఎస్ కల్యాణి మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల సంస్థ ఆర్సీవోగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎంజేపీటీబీసీ నాగర్‌కర్నూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగా ఎవరినీ కేటాయించకపోవడంతో ఆయనే ఇన్‌చార్జి ఆర్సీవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

కురుమూర్తి హుండీ రూ.7,36,896లు

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), ఆగస్టు 6 : చిన్నచింతకుంట మండలం కురుమూర్తి స్వామికి భక్తులు ప్రతిశనివారం, అలాగే పౌర్ణమి, అమావాస్యల భారీగా కొండకు వచ్చి స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది వెండి కానుకలు, మరికొంతమంది నగదు రూపంలో డబ్బులను హుండీలో వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. అందులో భాగంగా మంగళవారం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఈవో మదనేశ్వర్‌రెడ్డి సమక్షంలో డబ్బులు లెక్కించారు. మొత్తం రూ.7,36,896 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

5తులాల బంగారు, 73తులాల వెండి అపహరణ

మిడ్జిల్, ఆగస్టు 6 : తాళం వేసిన ఇంట్లో పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన మండలంలోని వాడ్యాల్‌లో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన మాదారం నాగయ్య ఇంట్లో కుటుంబ సభ్యులతో వ్యవసాయ పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా, బీరువా తాళం తీసి ఉండడం గమనించారు. వెళ్లి చూడగా, 5తులాల బంగారం, 73తులాల వెండి, రూ.17వేల నగదును దొంగిలించినట్లు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఇంటిని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

స్ఫూర్తి ప్రధాత జయశంకర్ సార్

- **మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్‌నగర్ కలెక్టరేట్/ మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప దార్శనీకుడని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మంగళవారం కలెక్టరేట్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలమూరు యూనివర్సిటీలో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పీఆర్టీయూ నాయకులు, పద్మావతి కాలనీలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్‌చైర్మన్ వెంకటయ్య, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కౌన్సిలర్ కట్టా రవికిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

పేటలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

మహబూబ్‌నగర్, ఆగస్టు 6 : జయశంకర్ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్ జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అందరికీ స్ఫూర్తి జయశంకర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట/నారాయణపేట టౌన్/ నారాయణపేట రూరల్ ఆగస్టు 6 : ఉద్యమస్ఫూర్తిని చాటిచెప్పిన గొప్పవ్యక్తి జయశంకర్‌అని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, మయాంక్ మిట్టల్, ఆర్డీవో మధుమోహన్ పాల్గొన్నారు. కాగా పరిషత్ కార్యాలయంతోపాటు ఆయా గ్రామాల్లోని జయశంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగప్ప తదితరులు పాల్గొన్నారు.

గొప్పదార్శనికుడు: మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, ఆగస్టు 6 : జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతిని చిట్టెం తన నివాసగృహంలో సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 6 : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లత, జ్యోతికృష్ణారెడ్డి, ఉమాశంకర్ గౌడ్, ఉన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, ఆగస్టు 6 : జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం అన్నారు. మంగళవారం కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ కూడలిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

గోప్లాపూర్ పాఠశాలలో..

మండలంలోని గోప్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, ఆగస్టు 6 : జయశంకర్ జయంతిని తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ దీపిక, అబ్దుల్ రహమాన్ ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఆగస్టు 6 : ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ రాజునాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తాసీల్దార్ కల్యాణి పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, ఆగస్టు 6 : మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 6 : మండలంలోని గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జయమ్మ, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు లింగం తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 6 : ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, అధ్యాపకులు నివాళులర్పించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఆగస్టు 6 : కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు పలుగ్రామాల్లో జయశంకర్‌సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

మక్తల్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం..

పేట బీఆర్ఎస్ కార్యాలయంలో..

మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో..

పాలమూరు విశ్వవిద్యాలయంలో..

జెడ్పీ సీఈవోగా వెంకట్‌రెడ్డి

పాలమూరు, ఆగస్టు 6 : జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి రాఘవేంద్రరావు బదిలీ కాగా, నూతన సీఈవోగా హైదరాబాద్ జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్‌గా పనిచేసిన వెంకట్‌రెడ్డి బదిలీపై వచ్చారు. మంగళవారం ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

మాతృభాష గొప్పతనాన్ని చాటాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 6 : మండలంలోని కొల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీహరి 'తెలంగాణ కావ్యాలు-ఒక పరిశీలన' అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో శాలువాతో సన్మానించారు.

బస్సులు కోసం విద్యార్థుల నిరీక్షణ

హన్వాడ, ఆగస్టు 6 : మండల కేంద్రంలో విద్యార్థులకు మంగళవారం బస్సులు ఆపకపోవడంతో గంటల తరబడి నిరీక్షణ చేశారు. ఉదయం 8నుంచి 10:30గంటల వరకు బస్సులు ఆపకపోవడంతో బస్టాండ్ వద్దే నిరీక్షించారు. బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యార్థులకు స్పీడ్ సైకిల్ పోటీలు

మరికల్, ఆగస్టు 6 : జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్మనూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పీడ్‌సైకిల్ పోటీలను నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం తెలిపారు. పోటీల్లో 30 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలనారాయణ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థి అదృశ్యం

నవాబ్‌పేట, ఆగస్టు 6 : తండ్రి మందలించాడని కుమారుడు పాఠశాల నుంచి అదృశ్యమైన ఘటన మండలంలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం ప్రకారం.. కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సభావట్ నితిన్‌నాయక్ తన తండ్రి మందలించాడని పాఠశాల నుంచి అదృశ్యమైనట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి దేవేందర్‌నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

గద్దర్‌కు ఘన నివాళి

హన్వాడ, ఆగస్టు 6 : గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి ఎంపీపీ బాలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీఎంపీటీసీ ఆంజనేయులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జంబులయ్య పాల్గొన్నారు.

స్వీపర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పాలమూరు, ఆగస్టు 6 : జిల్లాలో పనిచేస్తున్న 130మంది స్కూల్ స్వీపర్లకు 10నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని స్వీపర్లు మంగళవారం జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం అధ్యక్షుడు చంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకుల పరిశీలన

జడ్చర్ల, ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీలో తాగునీటి ట్యాంకులను కమిషనర్ రాజయ్య మంగళవారం పరిశీలించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫీజుల దోపిడిని అరికట్టాలి

ధన్వాడ, ఆగస్టు 6 : ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సమావేశంలో ఆయన మట్లాడుతూ యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ బుక్కులు అన్నీ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు.

మొక్కలునాటి పూర్తిస్థాయిలో సంరక్షించాలి

భూనేడులో మొక్కలు నాటుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

దేవరకద్రలో మొక్కలు నాటుతున్న అదనపు కలెక్టర్

- **పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్**

మద్దూర్,(కొత్తపల్లి) ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. మంగళవారం కొత్తపల్లి మండలంలోని భూనేడు గ్రామపంచాయతీని కలెక్టర్ సందర్శించారు. అనంతరం భూనేడు పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యాక్రమంలో ప్రత్యేకాధికారి సుదర్శన్, తాసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

దేవరకద్ర/ దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఆగస్టు 6 : గ్రామాల్లో ప్రతిఒక్కరూ మొక్కలునాటి వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. చిన్నచింతకుంట మండలం బండర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో పాల్గొని మొక్కలు నాటారు. మిన్నుగోనిపల్లిలో కలెక్టర్ పర్యటించి పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో రామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రత్యేకధికారి రాజేంద్రాగర్వల్ ఉన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు

ధన్వాడ, ఆగస్టు 6 : గ్రామాల్లో పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం తగదని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రకాశ్ పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 6 : పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ అన్నారు. కేశవరెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ చంద్రహాసన్, ట్రాఫిక్ ఎస్సై రమేశ్ పాల్గొన్నారు.

విద్యలో రాణిస్తే బంగారు భవిషత్తు

మూసాపేట, ఆగస్టు 6 : విద్యలో రాణిస్తేనే భవిష్యత్తు ఉంటుందని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. పొల్కంపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు.

భాగస్వాములు కావాలి

భూత్పూర్, ఆగస్టు 6 : స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ కోరారు. మంగళవారం 7వ వార్డులో ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రత పాటించాలి

మక్తల్, ఆగస్టు 6 : ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. మంగళవారం మండలంలోని చిట్యాల, కర్ని గ్రామాల్లో మొక్కలు నాటారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జడ్చర్ల, ఆగస్టు 6 : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ పాటించాలని జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోలేపల్లిలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనంలో కాలనీల్లో తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, ఆగస్టు 6 : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఎల్‌పీవో పాండురంగయ్య అన్నారు. మండలంలోని గాధిర్యాల్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

మాగనూరు, ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా కస్తూర్బాగాంధీ పాఠశాలలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల మొక్కలు నాటారు. అనంతరం జెడ్పీ పాఠశాల వ్యాసరచన పోటీల్లో బహుమతులు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఊట్కూర్, ఆగస్టు 6 : ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల ప్రత్యేకాధికారి జీవరత్నం అన్నారు. మంగళవారం మండలంలోని వల్లంపల్లిని సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

స్వచ్ఛత కోసం పాటుపడాలి

కృష్ణ, ఆగస్టు 6 : ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యతని ట్రైనీ కలెక్టర్ గరీమానరుల అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముడుమాలలో మంగళవారం పర్యటించి మొక్కలు నాటారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జడ్చర్ల, ఆగస్టు 6 : జడ్చర్ల మండలం పోలేపల్లికి చెందిన సత్యనారాయణ సోమవారం ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై విష్ణు తెలిపారు. ఆయన కథనం ప్రకారం సోమవారం ఉదయం సత్యనారాయణ భార్య తమ కుమారుడు కుషేంద్రకు డెంగీ చికిత్స కోసం జడ్చర్ల దవాఖానకు తీసుకెళ్లింది. తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా, ఇంట్లో ఫ్యాన్‌కు సత్యనారాయణ ఉరేసుకొని కనిపించాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్యసవిత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు ఏఎస్సై విష్ణు పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మూసాపేట, ఆగస్టు 6 : కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని దాసరిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. దాసరిపల్లికి చెందిన అడ్డాకుల మండలం పొన్నకల్‌కు చెందిన ద్యావరి వీరేశ్(40)కు ఇద్దరు భార్యలు. గాజులపేటకు చెందిన పుష్పలతతో మొదట వివాహం జరుగగా, కుటుంబ కలహాలతో విడాకులు తీసుకున్నారు. తర్వాత 2016లో సంధ్యను వీరేశ్ రెండో వివాహం చేసుకున్నాడు. తొమ్మిదేండ్లు వీరి సంసారం సాఫీగా సాగింది. ఈ క్రమంలో మొదటి భార్య పుష్పలత పొన్నకల్‌కు వచ్చి వీరేశ్ ఇంట్లో ఉంటూ ప్రతిరోజూ గొడవపడేదన్నారు. ఈ క్రమంలోనే సోమవారం వీరేశ్ ఎవరికీ చెప్పకుండా మూసాపేట మండలం దాసరిపల్లి సమీపంలో చింతచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి రెండో భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలికపై లైంగికదాడి

మహ్మదాబాద్, ఆగస్టు 6 : మండలానికి చెందిన మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

పోలీసులు కథనం ప్ర కారం.. మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన యువకు డు లైంగికదాడికి పాల్పడడంతో బాలిక తల్లిదండ్రుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దేవరకద్ర, ఆగస్టు 6 : నిరుపేదలను ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్ పథకం ఉందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర, కౌకుంట్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరి అరవింద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మన్యంకొండలో కలెక్టర్ పూజలు

పాలమూరు, ఆగస్టు 6 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవెంకటేశ్వరస్వామిని కలెక్టర్ విజయేందిరబోయి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిధిలో మిషన్‌భగీరథ ప్లాంట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ జగన్‌మోహన్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

జడ్చర్ల, ఆగస్టు 6 : మండలంలోని మల్లెబోయిన్‌పల్లి సింగిల్‌విండో చైర్మన్ దశరథరెడ్డి తల్లి సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మల్లెబోయిన్‌పల్లికి వెళ్లి దశరథరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బాదేపల్లి సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, ముడా మాజీ డైరెక్టర్లు ఇంతియాజ్‌ఖాన్, శ్రీకాంత్, శ్రీను తదితరులు ఉన్నారు.

అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు : ఎమ్మెల్యే

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, ఆగస్టు 6 : మండలంలోని అన్ని గిరిజన తండాలు, మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు వేయించనున్నట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని బీటీరోడ్ల నిర్మాణానికి రూ.200కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఫతేపూర్ మైసమ్మ ఆలయఅభివృద్ధికి రూ.కోటి విరాళంగా సొంత నిధులను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నాన్యనాయక్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

జడ్చర్ల, ఆగస్టు 6 : స్థానిక విద్యానగర్‌కాలనీలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి బాదేపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మంజుల, రజిత, సరళ, శ్రీనివాస్‌గౌడ్, పద్మ, రాములమ్మ, వేణుగోపాల్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో వృద్ధురాలి మృతి

మిడ్జిల్, ఆగస్టు 6 : ఆర్టీసీ బస్సులో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని బోయిన్‌పల్లిలో చోటుచేసుకున్నది. ప్రయాణికుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం తిమ్మనపల్లికి చెందిన చంద్రమ్మ(65) మంగళవారం జడ్చర్ల వెళ్లేందుకు రేవల్లి స్టేజీ వద్ద కల్వకుర్తి డిపో బస్సు ఎక్కింది. మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామానికి బస్సు రాగానే గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు.